17వ వసంతంలోకి
# సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
సోమవారం 29 జనవరి 2024
పేజీలు : 8

## కుక్కల అంటువ్యాధి వైరస్ నివారణ టీకాలు




మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 28)ః కుక్కల పార్వోవైరస్ అనేది ఒక అంటువ్యాది వైరస్ అని ప్రధానంగా కుక్కలకు ప్రభావితం చేస్తూ కుక్కల మలంతో ప్రత్యక్షంగా పరో క్షంగా సంరస్కం ద్వారా కుక్కల నుండి కుక్కకు వ్యాపి స్తుందని వాటి బారిన పడిన కుక్కలకు సమయానికి మిగతా 2లో

## నేవి రాడార్ స్టేషన్ ఏర్పాటును వ్యతిరేకిస్తున్నాం

- మానవ, వృక్ష, జంతు సంపదకు తీవ్ర నష్టం
- దామగుండం అటవీ పరిరక్షణ సమితి సభ్యులు



వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 28)ః

వికారాబాద్ జిల్లా దామగుండం రిజర్వ్ ఫారెస్ట్‌లో నేవీ స్టేషన్ ఏర్పాటును పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, నేవి రాడార్ ఏర్పాటు అయితే వికారాబాద్ జిల్లాలో మానవ మనుగడ అసాధ్యమని దామగుండం అటవీ సంరక్షణ సమితి సభ్యులు అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ప్రకృతి విధ్వంసం-పరిణామాలు వికారాబాద్ జిల్లా పరిధిలోని దామగుండం నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటుపై చర్చ వేదిక కార్యక్రమాన్ని దామగుండం అటవీ పరిరక్షణ సమితి సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... దామగుండం అడవి ప్రాంతంలో అనేక రకాలైన పక్షులు,జంతువులు ఆవాసాలు ఏర్పాటు చేసుకొని ఉన్నాయని రాడార్ స్టేషన్ ఏర్పాటయితే నష్టం కలిగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఒక రాడార్ స్టేషన్ ఏర్పాటయితే 30 కిలోమీటర్ల వరకు రేడియేషన్ ప్రభావం ఉంటుందని, గ్రామాలను ఖాళీ చేయాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. మిగతా 3లో

## యాచారంలో పలు అభివృద్ధి పనులపై పర్యటన

# 169.10 నిధులు మంజూరు

- కెసిఆర్ ప్రభుత్వంలో గ్రామపంచాయతీ అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం : ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- ఎంపీపీ కొప్పు సుకన్య భాష. చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య





యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 28): యాచారం మండల పరిధిలో గడ్డ మల్లయ గూడెం. మల్కిజ్ గూడ. తమ్మాలోని గూడ. మాల్ గ్రామపంచాయతీలలో సిసి రోడ్లు. డ్రైనేజీ పనులను...

169.10 లక్షల నిధుల తో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి. ప్రారంభించారు. ఆదివారం అనంతరం ఆయన మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభు త్వంలో గ్రామపంచాయతీ అభివృాఎద్ధి పను లపై నిర్లక్ష్యం చేయడం వల్ల అభివృద్ధికి కుంటూ పడిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసంతో భారీ మెజార్టీతో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేను గెలిపించడం ప్రజలకు ఇచ్చిన బాధ్యతను నెరవేరుస్తానని వాగ్దానం చేశారు. ప్రతి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలను అభివృద్ధి పై అమలు చేస్తుందని తెలిపారు. మిగతా 2లో

## క్రీడాపోటీలు స్నేహభావానికి దోహదం





### - షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 28): క్రీడాపోటీలు స్నేహభావం పెంపుకు ఎంతగానో దోహదం చేస్తాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గ్రామీణ క్రీడాకారుల్లో దాగివున్న ప్రతిభాపాఠవాలను వెలికితీసి వారు జాతీయ, అంతర్జాతీయస్థాయిల్లో రాణించేలా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాల తోడ్పాటునందిస్తుందని ఆయన పేర్కొన్నారు. మిగతా 2లో

## అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి

### అంబేద్కర్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి : డిఎస్పి శేఖర్ గౌడ్





తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 28)ః భారత రాజ్యాంగనిర్మాత, భారతరత్న డా. బీఆర్ అంబేద్కర్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని తాండూర్ డిఎస్పి శేఖర్ గౌడ్ సూచించారు. ఆదివారం తాండూరు మండల పరిధిలోని గుంత బాసుపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ జగదీష్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి డిఎస్పి శేఖర్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించారు. మిగతా 3లో

# ఐదో వార్షికోత్సవం విశ్వబ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం



బాలాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 28); నాదర్గుల్ విశ్వబ్రాహ్మణ సంఘం 5 వ వార్షకోత్సవం ఆత్మీయ సమ్మేళన ఘనంగా నిర్వహించారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తోట జంగారెడ్డి గర్డెన్లో విశ్వ బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం వ్యవస్థాపకులు వెములకొండ జంగా చారి, గాన్నోజు రాజుచారీపులియోజు వెంకట చారీ. వారి బృందము ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా విశ్వబ్రాహ్మణ జాతీయ అధ్యక్షుడు పులి గిల్ల రంగాచారీ రాష్ట్ర అధ్యక్షుడు వేములవాడ మధన్ మోహన్ చారి, రంగారెడ్డి

## మరణించిన తల్లిదండ్రుల పిల్లలకు నాలుగు లక్షల విరాళం

జిల్లా అధ్యక్షుడు లచునుర్ సర్పంచ్ పులిగిళ్ళ శ్రీనివాస్ చారి మీర్ పెట్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి . మహేశ్వరం మను మయ సంఘం అధ్యక్షుడు రయపల్లి కృష్ణమ చారి హాజరయ్యారు. కార్పొరేటర్ తో పాటు అతిథులు మాట్లాడుతూ .. 2020లో ఒక లక్ష రూపాయలతో ఏర్పడిన సంఘం ఈరోజు కోటి రూపాయలు జమ కావడం ఎంతో ఆనందకరమని తెలిపారు. ఈ సంఘం లోనున్న సభ్యులు చనిపోయిన తల్లిదండ్రుల వారి పిల్లలకు సంఘం విరాళంగా ముఖ్య అతిథులు చేతుల మీదుగా 4.00.000.రూపాయలు చెక్కు అందజేయడం జరిగిందన్నారు. ముందు ముందు సంఘంలో సభ్యులైన వారు ఇంటి పెద్ద చనిపోయిన వితంతు పింఛన్ ఇచ్చే విధంగా ప్రణాళిక చేస్తామన్నారు. విశ్వ బ్రాహ్మణులకు ఎవరికి అపద వచ్చినా నావంతు సహకారం గా నేను ముందు ఉంటానని ఇంతటి మంచి కార్యక్రమాన్ని చేసిన సంఘ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్,నరేష్,సురేష్, బ్రంహ చారి,నాయనా చారి, సోమచారి,శ్రీహరి,శ్రీనివాస్ చారి,రాము చారి,మహేష్ చారి, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రీ ఇ టెక్నొస్కూల్ వార్షికోత్సవ వేడుకలు





మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 28)ః మణికొండ మున్సిపల్‌లోని గాయత్రి ఈ–టెక్నొస్కూల్ పదకొండవ వార్షికోత్సవ వేడుకలు తారామతి బారాదరిలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రి స్కూల్ చైర్మన్ కొంపల్లి మధు సూధన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటా, పాటలలో ముందుండాలని ప్రతి ఒక్కరు తమలోని ప్రతిభను ముందుకు తీసుకురావాలని అన్నారు. ఈ యేడాది సాయుధ దళాల త్యాగాలను కళ్లకు కట్టినట్టు చూపించేలా మిలటరీ డ్యాన్స్, అన్ని రాష్ట్రాల సంస్కృతిని ప్రతిబింబించే ప్రదర్శనలు, తెలంగాణ ప్రతీకగా నిలిచే డ్యాన్సు, జాతీయ సమైక్యత, అమ్మానాన్న థీమ్‌తో రూపొందిన నృత్యం చాలా బాగున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు సమియుద్దిన్, విజయ్, అడ్వకేట్ కీర్తి ప్రభాకర్, అధికారి సురేష్, సీఈవో సర్వేశ్వరావు, ప్రిన్సిపల్ రచన, మేనేజర్ హరితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి28):33/11 కేవి ఫీడర్ సబ్ స్టేషన్ మరమ్మత్తుల కారణంగా ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు జవహర్ నగర్, వాదియ ముస్తఫా, వాది హసన్, వాదియే హు, ఎర్రకుంట షాహినగర్, సాదత్ నగర్, అష్రఫ్ కాలనీ, క్యూబా కాలనీ, మహమ్మద్ నగర్, ఇస్మాయిల్ నగర్, వాదియే సాలెన్ లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని అన్నారు. అలాగే జల్ పల్లి మున్సిపాలిటీ లో 33/11 కేవీ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మామిడిపల్లి, జల్ పల్లి, సిఐఎస్ఎఫ్ క్వాటర్స్, ముదిరాజ్ కాలనీ, శ్రీరామ కాలనీ, రిలయన్స్ కాలనీ, నూరి నగర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని పహాడీ షరీఫ్ ఏ ఈఎల్ వి.సత్యనారాయణ ఓ ప్రకటనలో తెలియజేశారు.

## మల్లురవి పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 28) ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా ఇటీవలే నియామకమైన మాజీ ఎంపీ మల్లురవి పదవి బాధ్యతల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఆదివారం ఢిల్లీలో ఏర్పాటు చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య, మాజీ ఎంపీటీసీ గుర్రం కేశవులు, స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు రాము, రవీందర్ లు హాజరై ఆయనకుశుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పూలమాలలు శాలువాలతో సత్కరించినట్లు జంగయ్య తెలిపారు. జంగయ్య మాట్లాడుతూ మాజీ ఎంపీ మల్లు రవి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టి రాష్ట్రానికి మరిన్ని నిధులు తీసుకొచ్చి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు.

## విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : నేడు ఆధునిక పరిజ్ఞానంతో చేతివృత్తులు కనుమరుగై పరిస్థితి నెలకొందని, కులవృత్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క సంఘం సభ్యులపై ఉందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారి అన్నారు.తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ మను మయ సంఘం, కమ్మరి వడ్రంగి చేతి వృత్తుల సేవా సంస్థ రాష్ట్ర కమిటీ కాలెండర్ ను28 ఆదివారం సరూర్నగర్ కుమ్మరి సంక్షేమ సంఘ భవనంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సుంకోజు క్రిష్ణమాచారి మాట్లాడుతూ టింబర్ డిపో సమస్యలపై పరిష్కారానికి సన్నాహాలు బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు. టింబర్ డిపోలో ఉన్న దుగోడ మిషన్లు తొలగించె విషయంపై సంబందిత ఫారెస్ట్ అధికారులకు జిల్లా కమిటీ తరవున వినతి పత్రాలు ఇవ్వాలని సంఘం సభ్యులను ఆదేశించారు.వడ్రంగి షాపులకు కరెంట్ సంబంధించిన సబ్సిడీ కాఫీలు తీసుకోని, విద్యుత్ అధికారులకు వినతిపత్రాలు సమర్పించాలని తెలిపారు.రాబోయే రోజుల్లో రాష్ట్ర మను మయ సంఘం ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి కమ్మరి వడ్రంగి వృత్తి దారులకు యాభైసంవత్సరాలకే పింఛన్ మంజూరు మరియు నిరుపేద కుటుంబాలకు వసతి ఇండ్లు , వృత్తి దారులకు సబ్సిడీ రుణాల మంజూరుకు పోరాట పటిమతో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కుందారం గణేష్ చారి, యర్రవెల్కి బాలచారి, సలహా దారులు అందోజు రవీంద్ర చారి, ప్రధాన కార్యదర్శి రాళ్ళబండి విష్ణుచారి, కోశాధికారి తాటికొండ శ్రీరాములుచారి, ఉపాధ్యక్షులు సుంకోజు రమేష్ చారి, వడ్ల ఉపేంద్రచారి, మారోజు వెంకటేశం, కృష్ణమాచారి వివిధ జిల్లాల కమిటీలు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పుల్లోజి అశోక్ చారి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆదిమూలం వెంకటాచారి, ,ఎల్ బి నగర్ డివిజన్ అధ్యక్షులు పడకంటి వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల అంటువ్యాధి వైరస్ నివారణ టీకాలు

**మొదటిపేజీ తరువాయి...** చికిత్స అందక పోవడం ద్వారా అవి మరణిస్తున్నాయని బ్లూ క్రాస్ సోసైటి ఆద్వర్యంలో అక్కినేని అమల మణికొండ మున్సిపల్‌లోని దాదాపు 200 మంది 700 కుక్కలకు టీకాలను వేయించడం జరిగింది. అనంతరం అల్కాపురి రోడ్ నెంబర్ 1లో గల కాళోజి నారాయణరావు పార్కులో చిన్నపాటి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పాల్గొని అక్కినేని అమలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పాల్గుణ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, సినియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## యాచారంలో పలు అభివృద్ధి పనులపై పర్యటన

# 169.10 నిధులు మంజూరు

**మొదటిపేజీ తరువాయి...** కెసిఆర్ ప్రభుత్వంలో ప్రతి సంక్షేమ పథకం అప్పుల పాలు వేసి .. ప్రజలను ఇబ్బంది పెట్టే దశలో ప్రభుత్వం నడిపిందన్నారు. వారు చేసిన పనులపై తప్పులను సరిదిద్ది ప్రజలకు న్యాయం చేయాలని ప్రభుత్వం కట్టుబడింది అన్నారు. అందుకని ప్రతి నిరుపేదకు ఇంద్రమ్మ రాజ్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ఈ ప్రభుత్వ ఉద్దేశం. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ. శ్రీనివాస్ రెడ్డి. ఇబ్రహీంపట్నం జెడ్పిటిసి. భూపతి గల్ల మహిపాల్. సర్పంచులు. అచ్చన్న జంగయ్య. చీర యాదమ్మ. కాలే సంతోష మల్లేష్. పడకంటి కవిత శేఖర్ గౌడ్. బం దే రాజశేఖర్ రెడ్డి. ఉప సర్పంచ్ వెంకటేష్. పల్లవు నరేష్. ఎంపిటిసిలు ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్. అరవింద్ నాయక్. మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు. జ్యోతి శ్రీనివాస్ నాయక్. కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అమృాఎత సాగర్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పల భాస్కర్. గులాబ్ అక్బర్. ఎండి సంధాని. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వరికుప్పల సుధాకర్. ఎంపీడీవో విజయలక్ష్మి. ఎంపీఓ ఉమారాని. తహసిల్దార్ బి శ్రీకాంత్ రెడ్డి. ఆర్ఐ రామకృష్ణ. మండల వ్యవసాయ అధికారి సందీప్ కుమార్. పంచాయతీరాజ్ శాఖ ఉస్మాన్. అధికారులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాపోటీలు స్నేహభావానికి దోహదం

**మొదటిపేజీ తరువాయి...** నందిగామ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఎన్.పి.ఎల్ –7 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని లాంఛనంగా క్రీడాపోటీలను ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులంతా తమలోని ప్రతిభను చాటి ఉన్నత స్థానాలకు ఎదుగాలని కోరారు. గత ప్రభుత్వాల హాయంలో మట్టిలో మాణిక్యాల్లా ప్రతిభ ఉండి కూడ తగిన గుర్తింపుకు నోచుకోక అనేకమంది క్రీడాకారులు ఆవేదనకు గురైనట్లు ఆయన వివరించారు. క్రీడాకారులకు ఎల్లవేళలా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్నమెంట్ క్రీడాకారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు , కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్‌నాయకులు పాల్గొన్నారు.

# వ్యక్తి దారుణ హత్య

### బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి28):బలవంతంగా తీసుకున్న సెల్ ఫోను కావాలని అడిగినందుకే ఓ వ్యక్తిని రౌడీషీటర్ దారుణంగా హత్య చేసిన ఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆసిఫ్ ఖాన్ అనే వ్యక్తి గతంలో ఓ కేసులో జైలుకు వెళ్లి వచ్చాడు. వాది ఏ సాలహిన్ కాలనీలో నివాసం ఉండేవాడు. ప్రస్తుతం ఆసిఫ్ నగర్ లో నివాసం ఉంటున్నాడు. ఇతను గత మూడు రోజుల క్రితం వాదె సాలహిన్ కాలనీ ఫేస్ –2 లో నివాసం ఉంటున్న మయన్మార్ దేశానికి చెందిన మహమ్మద్ ఇబ్రహీం (28) వద్ద ఉన్న ఫోన్ ను బలవంతంగా తీసుకున్నాడు. తీసుకున్న తన ఫోన్ ను ఇవ్వాలని అడిగినందుకు ఆదివారం సాయంత్రం 5 గంటల సమయంలో కత్తి తో కడుపులో దారుణంగా పొడిచి హత్య చేశాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా మార్చురికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులు

● సర్పంచుల పదవీకాలం పొడిగించని ప్రభుత్వం
● నేడు రానున్న ఉత్తర్వులు ● గ్రామ పంచాయతీలకు మండల స్థాయి అధికారులు ●పార్లమెంటు ఎన్నికల తర్వాతే సర్పంచ్ ఎన్నికలు జరిగే అవకాశం

**రాష్ట్రంలో వచ్చే నెల 1తో సర్పంచుల పదవీకాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో పంచాయతీల్లో ప్రత్యేక అధికారులను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పదవీ కాలం పొడిగించాలని సర్పంచులు పెట్టుకున్న మొరను ప్రభుత్వం ఆలకించలేదు. పార్లమెంటు ఎన్నికల తర్వాతే ఎన్నికలు జరిపే అవకాశం ఉంది. ప్రత్యేక అధికారుల కోసం జాబితా సిద్ధం చేయాలని కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. మరోవైపు సర్పంచ్ ఎన్నికల నిర్వహణ ఇప్పట్లో సాధ్యం కాదని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. దీంతో అధికారుల పాలనలోకి పంచాయతీలు వెళ్లనున్నాయి. ప్రతీ అధికారి హెూదా, ఏ గ్రామానికి ప్రత్యేకాధికారిగా ఉంటారో వారి మొబైల్ నంబర్, నిర్వహించే శాఖ తదితర సమాచారాన్ని ఇప్పటికే క్రోడీకరించారు. మేడ్చల్ మండలంలో 17 గ్రామ పంచాయతీలు 160వార్డులున్నాయి.**



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 28) : రాష్ట్రంలో వచ్చే నెల 1 తేదీతో సర్పంచుల పదవీ కాలం ముగుస్తుంది. ఈ నేపథ్యంలో పంచాయతీల్లో ప్రత్యేకా ధికారులను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తమ పదవీకాలం పొడిగించాలని సర్పంచులు పెట్టుకున్న మొరను ప్రభుత్వం ఆలకించలేదు. పార్లమెంటు ఎన్నికల తరువాతే ఎన్నికలు జరిపే అవకాశం ఉంది. ప్రత్యేక అధికారుల కోసం జాబితా సిద్ధం చేయాలని కలెక్టర్లను ఆదేశించగా వారు నివేదికను ప్రభుత్వానికి పంపారు. తెలంగాణలో వచ్చే నెల 1వ తేదీన సర్పం చుల పదవీ కాలం ముగియనుంది. ఇప్పటి వరకు గ్రామ పంచాయతీ ఎన్నికల పై ఎటువంటి క్లారిటీ రాలేదు. మరోవైపు సర్పంచ్ ఎన్నికల నిర్వహణ ఇప్పట్లో సాధ్యం కాదని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. దీంతో ప్రత్యేక అధికారుల పాలనలోకి గ్రామ పంచాయతీలు వెళ్లనున్నాయి. ఇందుకు సంబంధించి ప్రభుత్వం అధికారుల జాబితాలను రూపొందించాలని కలెక్టర్లను ఆదేశించింది. జాబితాలను కలెక్టర్లు రాష్ట్ర సర్కార్కు పంపినట్లు సమాచారం. దీంతో పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల నియామకానికి రంగం సిద్ధమైంది. మేడ్చల్ మండలంలో 17 గ్రామ పంచాయతీలు 160 వార్డులు ఉన్నాయి. వీటికి అవసరమైన మేరకు నియామకాలు జరగాలన్న ప్రభుత్వం సూచన మేరకు నిర్ణీత నమూనాలో కలెక్టర్లు జాబితాలను రూపొందిం చారు. ప్రతి అధికారి హెూదా, ఏ గ్రామానికి ప్రత్యేకాధికారిగా ఉంటారు. మొబైల్ నంబరు, వారు నిర్వహించే శాఖ తదితర సమాచారాన్ని క్రోడీకరించి నట్లు సమాచారం. వచ్చే నెల 1వ తేదీన సర్పంచుల పదవీకాలం ముగుస్తున్నం దున అంతకంటే ముందే ప్రత్యేకాధికారులు గ్రామాలను సందర్శించి రికార్డులను స్వాధీనం చేసుకోవాలని, ఆయా పంచాయతీలపై అవగాహన పెంచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించనుంది. మేజర్ గ్రామ పంచాయతీలకు జిల్లా స్థాయి అధికారులను, చిన్న పంచాయతీలకు మండల, గ్రామస్థాయి అధికారులను ప్రత్యేక అధి కారులుగా నియమించనున్నారు.

**అప్పుడు బీఆర్ఎస్ హవా..:**

పంచాయతీ ఎన్నికలు 2019 పార్లమెంట్ ఎన్నికలకు ముందు జరిగాయి. దాదాపు 16 పంచాయతీల్లో బీఆర్ఎస్ బలపరిచిన వారు సర్పంచులుగా గెలుపొందారు. గతంలో కొత్తగా 500పై జనాభా ఉన్న గ్రామలను జీపీలుగా మార్చడంతో సంఖ్య పెరిగింది. షెడ్యూల్ ప్రకారం జనవరిలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా డిసెంబర్లో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తిరడంతో ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదని ప్రత్యేక అధికారుల పాలన తేవాలని నిర్ణయించింది. నిజానికి చివరి వారంలో నోటిఫికేషన్ విడుదల చేసి సర్పంచ్ ఎన్నికలు ప్రారంభించాల్సి ఉండగా ప్రారంభించలేకపోయారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లు మారతాయా? పాత రిజర్వేషన్లనే కొనసాగిస్తారా? పదవీకాలం పొడగిస్తార...? అనే సందిగ్ధత ఉండగా తాజా నిర్ణయంతో సందిగ్ధతకు తెరపడింది.

## కోదండరాంను మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపిన శివాజీ నాయక్



ఘట్కేసర్ రూరల్, మేజర్న్యూస్(జనవరి 28): ఎమ్మెల్సీగా ఎంపికైన టిజేఏసి అధ్యక్షుడు కోదండరాంను మేడ్చల్ జిల్లా ఎన్ఎస్యూఐ కార్యదర్శి నానావత్ శివాజీ నాయక్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యూఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాలి

★ బిఆర్ఎస్ పార్టీ దోమ మండల అధ్యక్షులు గోపాల్ గౌడ్



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 28)ః పరిగి పట్టణ కేంద్రంలోని ఎస్ గార్డెన్లో నేడు మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అధ్యక్షతన పరిగి నియోజకవర్గం బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు దోమ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరిగిలోని ఎస్ గార్డెన్లో ముఖ్య కార్యకర్తల సమావేశానికి మన మాజీ మంత్రి కేటీఆర్ విచేస్తున్నారు. కావున దోమ మండలంలోని బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఐకమత్యంతో సకాలంలో బయలుదేరి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ మండల అధ్యక్షులు గోపాల్ గౌడ్ కోరారు.

## పెద్దేముల్ మండలంలో ఎమ్మెల్యే పర్యటన

★ ఎంపీడీవో లక్ష్మయ్య వెల్లడి

పెద్దేముల్, మేజర్ న్యూస్ (జనవరి 28)ః స్థానిక ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి సోమవారం పెద్దేముల్ మండలంలో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీవో లక్ష్మయ్య ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం ఉదయం 9 గంటలకు చైతన్య నగర్ లో సీసీ రోడ్ల పనులను, 10 గంటలకు మండల కేంద్రంలో మండల స్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జడ్పీటిసి, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, సర్పంచులు, ఎంపిటిసిలు, ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సత్యనారాయణ వ్రతంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



సత్యనారాయణ పూజలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.

ఘట్కేసర్ రూరల్, మేజర్న్యూస్(జనవరి 28) :

పోచారం మున్సిపాలిటీ బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గొంగళ్ళ మాధవిబాలేష్ దంపతుల నివాసంలో ఆదివారం నిర్వహించిన సత్యనారాయణ వ్రతంలో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ సహకార సంఘం మాజీ చైర్మన్ గొంగళ్ళ స్వామి, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ దర్గ దయాకర్ రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి

● డిఎస్పి శేఖర్ గౌడ్



మొదటి పేజి తరువాయి...

ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ... ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశమైన భారతదేశానికి రాజ్యాంగాన్ని అంబేదర్ రచించారన్నారు. ప్రపంచం గర్వించదగిన గొప్ప మేధావి అంబేద్కర్ అని, ఆయన చూపిన మార్గంలో నడిచి దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గౌరీ మంజుల వెంకటేష్, వైస్ ఎంపీపీ స్వరూప వెంకట్రాంరెడ్డి,జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మురళి గౌడ్, పిఏసిఎస్సి చైర్మన్ రవీందర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేస్త్రీ శ్రీనివాస్, రాందాస్ ఎంపిటిసిలు రాజకుమార్, శివకుమార్, బీసీ సంఘం నాయకులు హనుమంతు, కోట బాస్ పల్లి సర్పంచ్ నాగార్జున, కోతి గోపాల్, మిట్టబాస్పల్లి ఉప సర్పంచ్ గోవింద్, శ్రీనివాస్చంద్రవంచ నరసింహులు,విజయ్ కుమార్, చెంగోల్ రాము,గోవిందు, వెంకట్రాంరెడ్డి, జనుగుర్తి ప్రవీణ్ గౌడ్, మాజీ సర్పంచ్ ఇస్మాయిల్, కరెంటు ఎస్సై మధుసూదనారెడ్డి జినుగుర్తి అంజాత్, ఓగిపూర్ రాజ్ పటేల్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సభ్యులు, గ్రామ ప్రజలు వివిధ గ్రామాల యు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నేవి రాడార్ స్టేషన్ ఏర్పాటును వ్యతిరేకిస్తున్నాం

మొదటి పేజి తరువాయి

పెరిగిన సాంకేతికతకు అనుగుణంగా రాడార్ స్టేషన్లను ఏర్పాటు చేయకుండా ఉపగ్రహాల ద్వారా కూడా సిగ్నల్ వ్యవస్థను నడపవచ్చని, ఇతర దేశాలు రాడార్ వ్యవస్థను తొలగిస్తుంటే మన దగ్గర మాత్రం ప్రోత్సహించడం సబబు కాదన్నారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ద్వారానే రాడర్ వ్యవస్థకు జీవం పోసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతునరని విమర్శించారు. గతంలో పుదూర్ ఉన్న గ్రామపంచాయతీ కార్యవర్గంపై ఒత్తిడి తెచ్చి రాడార్ కు గ్రామ పంచాయతీ తీర్మానం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఇప్పించారని మండిపడ్డారు. దామగుడం అడవిలో దామగుండ రామస్వామి చరిత్ర గల ఆలయం ఉందని, ఆ ఆలయాన్ని తొలగించే కుట్రాలు జరుగుతున్నాయని ఆరోపించారు. రాడర్ స్టేషన్ కు వ్యతిరేకంగా జిల్లా మొత్తం కదులుతుందని దామగుండం చుట్టూ మానవహారాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. దానితోపాటు రాడర్ వల్ల జరిగే నష్టాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా వివరిస్తామని, భారత ప్రధాని నరేంద్ర మోడీని సైతం కలిసి వినతి పత్రాలు ఇస్తామన్నారు. పార్టీలకతీతంగా రాడార్ స్టేషను వ్యతిరేకిస్తూ నిరసనలు ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సాదు సత్యనాధన్ స్వామీజీ, మురళి దేశ్పాండే, ప్రొఫెసర్ అన్వర్, నారాయణ రావు, నాగేందర్ గౌడ్, మైపాల్, మల్లేష్, దేవదాసు, వెంకటయ్య, ఉపసర్పంచ్ రాజేందర్, బిజెపి మల్లేశం, శ్రీరాములు, వార్డ్ నెంబర్ సుజాత రామచందర్ తదితరులు ఉన్నారు.

## పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా జనరల్ సెక్రెటరీ వెంకటయ్య



మోమిన్పేట్, మేజర్ న్యూస్ (జనవరి 28)ః పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డిని ఆదివారం తన నివాసంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ఈ వెంకటయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు జిల్లా నాయకులు మాణేయ్య యాదవ్ ఉన్నారు.

## నేడు విద్యుత్ నిలిపివేత

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 28)ః మండలంలోని సూరాయిపల్లి 33/11కేవీ విద్యుత్ ఉప కేంద్రం కింద ఉన్నా గ్రామాలకు విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ ఉప కేంద్రంలో మెయింటెనెన్స్ పనుల జరుగుతున్న సందర్భంగా నేడు ఉదయం 9 గంటల నుండి మద్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ నిలిపి వేయబడుతుందని ఏఈ మహిపాల్ తెలిపారు. అలాగే బలంపేట్ సబ్ స్టేషన్ 33/11కేవీ బిచ్చల్ ఫీడర్ ఇంటర్మీడియట్ పోల్ వర్క్ పనులు వల్ల 11:00 గంటల నుండి 03:00 గంటల వరకు విద్యుత్ నిలిపివేయబడుతుందని అందుకు అందరూ సహకరించాలని తెలిపారు.

# ధరణి సమస్య పరిష్కారానికి రెవెన్యూ సదస్సులే మార్గం



▶▶ కమిటీలతో కాలయాపన వద్దు ▶▶ మండల స్థాయి అధికారులకే పరిష్కర బాధ్యతలు అప్పగించాలి

▶▶ చేవెళ్ల ఎంపీపీ మల్గారి విజయలక్ష్మిరమణారెడ్డి

చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 28) : తెలంగాణ రాష్ట్రంలో ధరణితో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆలోచన చేసి పరిష్కరించాలని చేవెళ్ల ఎంపీపీ మల్గారి విజయలక్ష్మిరమణారెడ్డి అన్నారు. గ్రామాల్లో రెవెన్యూ సదస్సులతోనే ధరణి సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ప్రజల వద్దకే పాలన కావాలి దీనిపైనే ప్రభుత్వం దృష్టిసారిస్తే ధరణి సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. భూసమస్యలు గ్రామాల్లో ప్రజలే చెబుతారని వాటిని ఎలా పరిష్కరించాలనేది గ్రామస్థాయిలో మండల అధికారులు నిర్ణయాలు తీసుకుని పరిష్కారం చేసేలా అధికారం ఇవ్వాలన్నారు. జిల్లా స్థాయిలో భూసమస్యల పరిష్కారం అనేది సాధ్యమయ్యేది కాదని, దీనిపై ప్రభుత్వం ఆలోచన చేసి వెంటనే గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అంతేకాని కమిటీలు అంటూ కాలయాపనలు చేసి సమస్యలను మరింతగా పెంచడం సరికాదన్నారు. ఇప్పటికే ధరణి సమస్యల కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, భూమికి సంబంధం లేని వ్యక్తుల పేర్లపై రికార్డులో రావడం, ఉన్న భూమి కంటే ఎక్కువ భూమి నమోదు కావడం, రైతులకు ఉన్న భూమి కంటే తక్కువగా ధరణిలో ఎక్కడం, పేర్లు తప్పులు తదితర వాటిని సరిచేసే అప్షన్ లేకపోవడం లాంటి ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. వీటిని త్వరగా తీర్చే విధంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉండాలన్నారు. ఆ దిశగా ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

# నందివనపర్తి ఎస్ ఎస్ సి 1998-99 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- విద్యార్థి దశ అమూల్యమైన ది. మధురమైనది - ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులతో ఆటపాటలు మారుమోగిన ప్రాంగణం**

యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 28)విద్యార్థి ధశ ఎంతో అమూల్యమైనది మధురానుభూతి కలిగినది అని పూర్వ ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో ఉన్నత పాఠశాల పదవ తరగతి 1998-99 సంవత్సరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం పూర్వ ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి చౌదర్ పల్లి గేట్ సమీపంలో లోని రాధ కృాఎష్ణ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. కార్యక్రమలో మరో మారు వ్యక్తిగత పరిచయాలు వృాఎత్తి వారి జీవన విధానం తదితర అంశాలను పరిచయం తో పాటు చర్చించుకున్నారు.కొంత మంది విద్యార్థులు ఉపధ్యాయులు ఆటలు ఆడి పాటలు పాడారు.చిన్ననాటి జ్ఞానపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సంధ్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతు...నంది వనపర్తి గ్రామం ఎంతో ఆధ్యాత్మికతతో పాటు ప్రజలు చాలా వినయం విధేయత సంస్కారం సౌమ్యులు అని అన్నారు. విద్యార్థి దశలోనే అని అనుభవాలు అనుభూతులు కలుగుతాయి అని అన్నారు. ఉపాధ్యాయులనే కాదు నేడు సమాజంలో తలిదంద్రులను విస్మరిస్తున్నారని అలా చేయకుండ వారిని ప్రేమ అభిమానం గౌరవం తో చూసుకోవాలని కోరారు. జీవన



విధానంలో ఆరోగ్య సూత్రాలను పాటిస్తే మంచిదనీ సూచన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి , ఫఖుర్దిన్, తిర్మాలాచారి,ఐ నర్సింహా , రాఘువా చారి , యాదవ రెడ్డి, పాండు, వుల్లారెడ్డి, సుధాకర్ రెడ్డి, మల్లా రెడ్డి, నర్సింగ్ రావ్,విద్యార్థులు తదితులు పాల్గోన్నారు.

# అసంపూర్తి బిటిరోడ్డుకు బిల్లులెలా చెల్లించారు సారూ.. !

▶▶ బ్రాహ్మణపల్లి నల్లజెర్వు మధ్య అసంపూర్తిగా మిగిలిన పంచాయతిరాజ్ బిటిరోడ్డు ▶▶ యేండ్లు గడుస్తున్నా పూర్తికాక ఇబ్బందుల్లో వాహనదారులు, ప్రయాణికులు ▶▶ అసంపూర్తి రోడ్డుకు అధికారులు బిల్లులెలా చెల్లించారంటున్న స్థానికులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 28):

మాడ్గుల - ఆర్కపల్లి రహదారి నుండి నల్లజెర్వు మీదుగా బ్రాహ్మణపల్లి వరకు నిర్మించిన బిటిరోడ్డు అసంపూర్తిగా మిగిలి వాహదారులు, ప్రయాణీకులకు ఇబ్బందిగా మారింది. గత ప్రభుత్వ హాయంలో అప్పటి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్‌చే ప్రారంభించబడ్డ ఈ బిటిరోడ్డు ప్రధానంగా బ్రాహ్మణపల్లి - నల్లజెర్వు గ్రామాల మధ్య మూలమలుపు వద్ద కొంతమేర బిటికి నోచుకోక అసంపూర్తిగా మిగిలిపోయి కంకరతేలి వాహనదారులు తరుచూ ప్రమాదాలకు గురవుతున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. అదే విధంగా నల్లజెర్వు - మాడ్గుల ప్రధాన రహదారికి మధ్య నిర్మించిన బిటిరోడ్డులో పలుచోట్ల రోడ్డు మధ్యలో గోతులు ఏర్పడి ప్రమాదకరంగా మారినప్పటికి పట్టించుకునే నాధుడే కరువైనట్లు స్థానికులు మండిపడుతున్నారు. గత మూడేండ్ల కిందట నిర్మించిన బిటిరోడ్డును పలుచోట్ల అసంపూర్తిగా వదిలేసినప్పటికి సంబంధితశాఖల అధికారులు రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్‌కు బిల్లులెలా చెల్లించారని పలువురు వాహనదారులు, ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా నల్లజెర్వు - బ్రాహ్మణపల్లి గ్రామాల మధ్య పంచాయతిరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన బిటిరోడ్డు అసంపూర్తి పనులను వెంటనే పూర్తిచేసి వాహనదారులు, ప్రయాణికుల ఇబ్బందులు తీర్చాలని స్థానికులు కోరుతున్నారు. కాగా అసంపూర్తి బిటిరోడ్డు నిర్మాణ విషయమై మాడ్గుల మండల పంచాయతిరాజ్‌శాఖ ఏఇ సూర్యవంశీకి మేజర్‌న్యూస్ ఫోన్‌ద్వారా వివరణ కోరేందుకు యత్నించగా ఆయన ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

**నల్లజెర్వు - బ్రాహ్మణపల్లి మధ్య అసంపూర్తి బిటి నిర్మాణాన్ని పూర్తిచేయాలి**



తమ నల్లజెర్వు గ్రామం మీదుగా తూర్పున బ్రాహ్మణపల్లి - ఇర్విన్ రహదారి వరకు, ఉత్తరాన మాడ్గుల -ఆర్కపల్లి రహదారి వరకు నిర్మించిన బిటిరోడ్డు అసంపూర్తి పనులను సంబంధితశాఖల అధికారులు వెంటనే పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలి. నల్లజెర్వు మీదుగా నిత్యం నడిపే మహేశ్వరం, ఇబ్రహీంపట్నం ఆర్టీసి డిపోల బస్సుల్లో విద్యార్థులతో పాటు ప్రజలు రాకపోకలు సాగిస్తారని, వారితో పాటు పాడిరైతులు, రైతులు, కూరగాయలు విక్రయించుకునే చిరువ్యాపారులు, ద్విచక్రవాహనదారులు నల్లజెర్వు - బ్రాహ్మణపల్లి మధ్య అసంపూర్తిగా వదిలేసిన రహదారిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు వెంటనే రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తెచ్చి అసంపూర్తి పనులను పూర్తిచేయించని పక్షంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి , జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్తాం.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

**- ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి - క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తాం**



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 28) : క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడుతాయని ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బుగ్గతండాలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంటులో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల ప్రధానోత్సవంలో కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, అందుకు తల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కావలి శ్రీనివాస్, గుడ్డిమల్ల చంద్రయ్య, మార సురేష్, పున్నం రాము, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ జానీపాష, చిందం ఐలయ్య, టోర్నమెంటు నిర్వహకులు కాట్రోత్ వెంకటేష్, సపావట్ గణేష్, ఉదయ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 28) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 15 వ వార్డులో హైదర్‌షాకోట్ పాత గ్రామంలో సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. జలమండలి అధికారులు చేయిస్తున్న వాటర్ పైపులైన్ పనులు ఆలస్యం కావడంతో డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి సొంత ఖర్చులతో వాటర్ పైపులైన్ పనులు చేయించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. స్థానికంగా ఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వాటిని పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అన్ని సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేస్తున్నామని, ఇంకా ఏవైనా సమస్యలు వస్తే వాటిని తనకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లన్న స్వామి జాతరకు హాజరైన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 28) : మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పుప్పాలగూడలో జరుగుతున్న మలన్న జాతరకు కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు మల్లన్న స్వామిని దర్శించుకోవాలని సూచించారు. మల్లన్న జాతరను ఘనంగా నిర్వహిస్తున్నారని, నిర్వాహాకులు ఏర్పాట్లు బాగా చేశారని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# హన్మాపూర్‌లో బోనమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన

- పెద్ద ఎత్తున పూజలో పాల్గొన్న గ్రామస్తులు, పలువురు నేతలు
- ముందుకు వచ్చిన విగ్రహ దాత లొంక నర్సింహులు



అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న నేతలు.

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 28)ః తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండలంలోని హన్మాపూర్ గ్రామంలో ఆదివారం నాడు బోనమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించారు. అమ్మవారి విగ్రహ దాత ఐన లొంక నర్సింహులు ఆయన సతీమణి ఐన స్థానిక ఎంపీటీసీ లొంక నీలు ఆధ్వర్యంలో ప్రతిష్టాపన కార్యక్రమం పూజారుల చేత ఘనంగా నిర్వహించారు. ప్రతిష్టాపన ముందు రోజు అమ్మవారి విగ్రహాన్ని గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారికి గ్రామస్థులు పూజలు చేసుకున్నారు.



అనంతరం విగ్రహ ప్రతిష్టాపన రోజు పెద్ద ఎత్తున పూజ కార్యక్రమం నిర్వహించారు. పలువురు పూజారులు పాల్గొని హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, సీనియర్ నేతలైన హన్మాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ రాంచందర్, కాంగ్రెస్ పార్టీ తాండూరు నియోజకవర్గం ఏ బ్లాక్ ప్రెసిడెంట్ లొంక నర్సింహులు, ఎంపీటీసీ నీలు,వివిధ పార్టీలకు చెందిన నేతలైన లొంక రాములు, లొంక వెంకటేష్, పంజుగుల శ్రీనివాస్, లొంక లాలప్ప, లొంక రమేష్, బక్కని విజయ్, లొంక బాలు తోపాటు పెద్ద ఎత్తున గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధారసింగ్‌ను లొంక నర్సింహులు,తదితరులు ఘనంగా సన్మానించారు.

# కిష్టాపూర్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి

దోమ, మేజర్ న్యూస్ (జనవరి 28)ః దోమ మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో నూతన అంబేద్కర్ భవనాన్ని ప్రారంభించి అనంతరం సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన నూతన డ్వాక్రా భవనం ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సత్యమ్మ నరసింహులు, ఎంపీటీసీ అనసూయ నర్సింలు ,గ్రంథాలయ డైరెక్టర్ యాదయ్య గౌడ్, శేఖర్, శేషారెడ్డి, శివకుమార్, రాములు, మాధవులు, నరసింహ చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భాస్కర్ గౌడ్ కోరిక మేరకు అన్ని రంగాల్లో ఐనపూర్ గ్రామం అభివృద్ధి



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 28)ః దోమ మండల పరిధిలోని ఐనాపూరు గ్రామానికి పరిగి ఎమ్మెల్యే టీ.రామ్‌మోహన్‌రెడ్డి వరాల జల్లు కురిపించాడు. అన్నీ రంగాలలో ఐనాపూర్ గ్రామం అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చాడు. ఎమ్మెల్యే ఐనా నేల రోజులకే ఎమ్మెల్యే ద్వారా అయినపూర్ గ్రామ అభివృద్ధి పనుల గురించి ప్రకటన చెప్పిన ఆశన్న గౌడ్,భాస్కర్ గౌడ్ కోరిక మేరకు ఐనపూర్ గ్రామ అభివృద్ధికి 10,00,000 లక్షల రూపాయలు నిధుల మంజూరి చేసిన ఘనత ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు.అదేవిదంగా ఆశన్న గౌడ్, భాస్కర్ గౌడ్ కోరిక మేరకు చెరువు కాల్వ మంజురి చెపిస్తా అని, సబ్‌స్టేషన్, పశువుల ఆసుపత్రి, ఇందిరమ్మ ఇండ్లు మంజురి చెపిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, రవి గౌడ్, మేకల బాబయ్య, జనార్దన్ గౌడ్, గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జుంటుపల్లి శ్రీ రామలింగేశ్వర (బ్రహ్మసూత్ర శివలింగం) స్వామి దేవాలయంలో శివదీక్ష ధారణ ప్రారంభం

### దేవాలయం చైర్మన్ హన్మంత్ రావు



యాలాల్, మేజర్ న్యూస్ (జనవరి 28)ః మండల పరిధిలో జుంటుపల్లి శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయం గుట్ట కింద నీటి కోనాల మధ్యలో స్వయంభుగా వెలసిన శ్రీ రామలింగేశ్వర ( బ్రహ్మసూత్ర శివలింగం)స్వామి దేవాలయం ఆలయప్రాంగణంలో ఆదివారం శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శివదీక్ష ధారణ కార్యక్రమాన్ని ప్రారంభించిన అలయ చైర్మన్ హన్మంత్ రావు పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు జంగం రాజు స్వామి శివదీక్ష మాలధారణ చేయించారు. పురాణాలు శివదీక్షను ప్రస్తావించాయని తెలిపారు. జగజ్జనని శివదీక్షను ఆచరించినట్లుగా చెప్పబడుతోందన్నారు. పాండవ మధ్యముడైన అర్జునుడు కూడా శివదీక్షను ఆచరించాడని మహాభారతంలో చెప్పబడిందన్నారు. ఆంగ్లశకం 660లో బాదామి చాళుక్యుడైన మొదటి విక్రమాదిత్యుడు శివదీక్షను మండలదీక్షగా స్వీకరించినట్లు శాసనాలు చెబుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్ర మంలో గురు స్వామి చెన్నప్ప స్వామి ఆధ్వర్యంలో మహిపాల్, అంజి, మహేష్, అనిల్, శివప్రసాద్, ప్రకాష్, ప్రవీణ్ ,నర్సిములు, రమేష్, సురేష్ శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# గట్టు మైసమ్మ జాతరకు పోటెత్తిన భక్తులు



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 28):ఘట్‌కేసర్ గట్టు మైసమ్మ జాతరకు భక్తులు పోటెత్తారు. వేలాదిగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కు లు తీర్చుకున్నారు. శనివారం అర్ధరాత్రి నుంచి ప్రారంభమైన జాతర క్రతువు ఆదివారం రాత్రి పొద్దుపోయేదాక కొనసాగింది. ఆదివారం తెల్లవారు జాము నుంచే భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించు కోవడం ప్రారంభించారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి భక్తులు అమ్మవారికి బోనాలు తీసుకువచ్చి సమర్పించడం ప్రారంభించారు. గట్టుమైసమ్మ ఆలయం ఈఓ భాగ్యలక్ష్మీ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ, మున్సిపాలిటీ అధికారుల, ప్రజాప్రతినిధుల సమక్షంలో ఆయా కుల సంఘాల పెద్దలు జాతర క్రతువును పూర్తిచేశారు. జాతర సందర్భంగా బైపాసరోడ్డు దాటే సమయంలో ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్, స్థానిక పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ముందు జాగ్రత్త చర్యగా పోలీసు కంట్రోల్ రూంను ఏర్పాటు చేసి అదనపు బలగాలతో పెద్దఎత్తున పోలీసు గస్తీ నిర్వహించారు. అమ్మవారిని మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, హుజురాబాద్ మాజీ శాసనసభ్యులు ఈటల రాజేందర్, టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు దర్శించుకుని పూజలు నిర్వహించారు.

# పూర్తి అంకితభావంతో నాణ్యమైన విద్యకు ఏయూ కృషి : ఏయూ సీఈవో నీలిమ




ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 28):నాణ్యమైన ఉన్నత విద్యను అందిస్తూ పూర్తి అంకిత భావంతో భావితరాల భవిష్యత్తుకు మంచి పునాది వేస్తున్న విద్యా సంస్థగా అనురాగ్ విశ్వవిద్యాలయం కీర్తి ప్రతిష్టలు పొందిందని విశ్వవిద్యాలయం సీఈవో సూర్యదేవర నీలిమ పేర్కొన్నారు. యూనివర్సిటీ క్యాంపస్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకమైన ర్యాంకింగ్లను సాధించి తన ఇంజనీరింగ్, ఫార్మసీ రంగాలలో దేశంలోనే అత్యుత్తమ విద్యా సంస్థగా నిలిచిందన్నారు. విద్యార్థులకు 100% అత్యాధునిక బోధన వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. వందల మంది డాక్టర్స్ పొందిన 500 మంది అత్యుత్తమ ఫ్యాకల్టీ మార్గదర్శకత్వంలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తూ 2023-24 విద్యా సంవత్సరంలోనే మోస్ట్ సక్సెస్ఫుల్ అకాడమీగా అనురాగ్ యూనివర్సిటీ నిలిచిందన్నారు. యూనివర్సిటీ విద్యార్థులు ఇప్పటివరకు 38 లక్షల ప్యాకేజీ తో సాఫ్ట్వేర్ జాబ్స్ పొందారాని తెలిపారు. ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థులకు 20వేల ర్యాంకుల వరకు పొందిన విద్యార్థులకు 50% ట్యూషన్ ఫీజు మినహాయింపు ఇవ్వడం జరుగుతుందని, మెరిట్ స్కాలర్షిప్ ను అనురాగ్ యాజమాన్యం అందిస్తుందని తెలిపారు. రిజిస్టర్ బాలాజీ ఉట్ల, డిన్ ప్రొఫెసర్ విజయ్ కుమార్, డైరెక్టర్ డాక్టర్ మహిపతి శ్రీనివాసరావు, విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

# హెల్త్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలి

### పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రాంమ్మోహన్ రెడ్డి



వైద్య పరీక్షలు చేసుకుంటున్న పట్టణ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఎజాజ్

పరిగి మేజర్ న్యూస్ (జనవరి 28)ః హెల్త్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రాం మ్యోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం పరిగి పట్టణంలోని ఆయన నివాసంలో టిఆర్ఆర్ ట్రస్ట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అధ్వర్యంలో మేఘా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వైద్య పరంగా వివిధ రకాల నిపుణుల ద్వారా వైద్య శిభిరం ఏర్పాటు చేశామని పరీక్షలు, వైద్యం మరియు ఉచిత మందుల పంపిణీ కూడా చేస్తున్నామన్నారు. గత 15 సంవత్సరాల నుండి నిర్విరామంగా ఈ సేవలు కొనసాగుతున్నాయని భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు.ఈ వైద్య శిభిరం లో నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారని సుమారు 520 మంది హెల్త్ క్యాంప్ లో పాల్గొన్నారని, 100 మందిని వైద్యం గురించి ఉచిత బస్సు ద్వారా పఠాన్ చేరు టిఆర్ ఆర్ ఆసుపత్రికి తీసుకువెళ్తున్నమని వైస్ చైర్మన్ డాక్టర్ టి రీతిక్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.



## రైతు సంఘం క్యాలెండర్ ను విడుదల చేసిన ఏసిపి



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (జనవరి 28):తెలంగాణ రైతు సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఇబ్రహీంపట్నం ఏసిపి కార్యాలయంలో ఏసీపి శ్రీనివాసరావు రైతు సంఘం నాయకులతో కలిసి నూతన క్యాలెండర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు మారయ్య, మైబెల్లి. రైతు సంఘం మండల అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ,కార్యదర్శి ముసలయ్య ,నాయకులు సింహారెడ్డి, బిక్షపతి ,శంకర్, నరసింహ, బుచ్చిరెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి నగర్‌లో నూతన కార్యవర్గం ఎన్నిక

### ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గం



బాలాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 28); 41వ డివిజన్లో శ్రీ సాయి నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ లో నూతన కార్యవర్గం ఎన్నిక. మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల గూడ లో శ్రీ సాయి నగర్ రెసిడెన్షియల్ వెల్ఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకిగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షులుగా బొక్క రాజేందర్ రెడ్డి ఉపాధ్యక్షులుగా జి. శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా జెనిగా జంగయ్య యాదవ్, ఉప కార్యదర్శిగా డి. శ్రీనివాసరావు, కోశాధికారిగా వెలగలెటి విశ్వేశ్వర రావు లను కాలనీ అసోసియేషన్ సలహాదారులు సి వి రామకృష్ణ జే వి ఎస్ ఆర్ కె. ప్రసాద్, సి హెచ్ వెంకటేశ్వర్లు జి పవన్ కుమార్ పెద్దల సలహాతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ... గతంలో ఉన్న కార్యవర్గ సభ్యులు నూతన కార్యవర్గ సభ్యులు సయ సహకారాలతో అసోసియేషన్ బలోపేతనానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ప్రజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆడిటర్ సుబ్బారావు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నందనవనం కాలనీలో ప్రజా భాగస్వామ్య అవగాహన కార్యక్రమం



బాలాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 28); ఎం ఎం సీ నందనవనంలో ప్రజా భాగస్వామ్య అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నందనవనం కాలనీవాసులు ఆధ్వర్యంలో ప్రజా భాగస్వామ్య అవగాహన కార్యక్రమాని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మీర్ పేట్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం కాశీ విశ్వనాథ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నందనవనం కాలనీ వాసులను ఉద్దేశించి ఇన్స్పెక్టర్ కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ.... తమ కాలనీలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, నేర నివారణకు సి సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. నేర నివారణకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కాలానీ లో జరిగే ఆసాంఘిక కార్యకలాపాలపై ముందస్తు సమాచారం ఇవ్వాలని, అట్టి సమాచారం ఇచ్చిన వ్యక్తుల పేర్లు గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిార్ పేట్ సబ్-ఇన్స్పెక్టర్ లు గోవిందు స్వామి, జి. ఈరోజీ , కె. సుధాకర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## గుట్టల క్వారీలపై పూర్తి హక్కులు వడ్డెర వృత్తిదారులకే ఇవ్వాలి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేష్



కందుకూరు, మేజర్ న్యూస్(జనవరి 28): గుట్టల క్వారీలపై పూర్తి హక్కులు వడ్డెర వృత్తుదారులకే చెందాలని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ అన్నారు. వడ్డెర వృత్తిదారుల సంఘం క్యాలెండర్ ను ఆదివారం మండల పరిధిలోని మిార్ ఖాన్ పేటలో వడ్డెర ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ లు మాట్లాడుతూ... వడ్డెర వృత్తిదారులకు క్వారీలపై గుట్టలపై పూర్తి హక్కులు ఇవ్వాలని అన్నారు. క్వారీలన్నీ ప్రవేట్ వ్యక్తుల చేతులలోకి పోయి వడ్డెర వృత్తిదారుల బతుకులు రోడ్డు మీద పడ్డాయని ఆవేదన చెందారు. వడ్డెర వృత్తిదారుల సోసైటి లకు రుణాలు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన వడ్డెర వృత్తిదారులకు పింఛన్ ఇవ్వాలని కోరారు. వడ్డెర ఫెడరేషన్ కు చైర్మన్ ను నియమించి, నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. వడ్డెర వృత్తిదారుల కు భీమా సౌకర్యం కల్పించాలని, అర్హులైన వడ్డెర వృత్తి దారుల కు రేషన్ కార్డులు, ఇండ్లు, ఇండ్లస్థలాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు దేరంగుల విష్ణు, దేరంగుల శ్రీనివాస్, నాయకులు వరికుప్పల వెంకటయ్య, వరికుప్పల లక్ష్మయ్య,రేపని దేవయ్య, గండికోట శ్రీనివాస్, వరికుప్పల నరసింహ, వరికుప్పల రాజు,దేరంగుల రాంచెంద్రి, దేరంగుల కృష్ణ, గండికోట బుచ్చయ్య, రేపని జంగయ్య, వరికుప్పల విజయేందర్, వరికుప్పల అంజయ్య, వేముల శ్రీ శైలం, గండికోట ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బొక్క నరసింహారెడ్డికి సన్మానం



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 28)ః మణికొండ మున్సిపల్‌లోని బిజెపి ఆధ్వర్యంలో 3వ సారి రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన బొక్క నరసింహరెడ్డిని టిఎన్‌సిఓఎస్‌కాలనీలో టి. అంజన్‌కుమార్ నాయకులతో కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జిల్లా హైదరాబాద్ ఇంచార్జి టి.అంజన్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, అర్బన్ జిల్లా నాయకులు కొమ్మరయ్య, మున్సిపల్ అధ్యక్షులు సి.బిరప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎమ్.రాఘవరెడ్డి, కౌన్సిలర్ బి. శ్వేత, వందన, కో అప్షన్ సభ్/యలు జె.సిద్దప్ప, లక్ష్మి, నాయకురాలు ఇందిరా, అనిత, కె.నరసయ్యచారి, బి. రవికాంత్‌రెడ్డి, ఆనంద్‌రావు, బీరప్ప, రంగబాబు, రమణయ్యతో పాటు తదిత రులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం కౌన్సిలర్ షేక్ ఫామిదా అఫ్జల్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి28):క్రీడలతో యువత మానసిక ఉల్లాసంగా ఉంటారని అన్నారు జల్ పల్లి మున్సిపాలిటీ 21 వార్డు కౌన్సిలర్ షేక్ ఫేమిధా అఫ్జల్. వాది ఏ ముస్తఫా ప్రీమియర్ లీగ్ నాలుగో సీజన్ ముగింపు ఆదివారం ముగిసింది. టోర్నమెంట్ విజేతగా పట్లోళ్ల కార్తీక్ రెడ్డి టీం నిలవగా, రన్నరఫ్ గా వాదే ఏ ముస్తఫా క్రికెట్ క్లబ్ నిలిచింది. మొదటి విజేత జట్టుకు రూ.10 వేలు నగదు బహుమతి ట్రోఫీ, రెండు విజేత రన్నరఫ్ కు 5వేల నగదు ట్రోఫీని కౌన్సిలర్ అందజేశారు. ఈ సందర్భంగా ఫామిధా అఫ్జల్ మాట్లాడుతూ. ప్రతి ఏటా యువతను ఏకతాటిపైకి తీసుకురావడానికి ఈ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నామన్నారు. మొత్తం 6 జట్లు పాల్గొనగా, ఒక్కో టీం ఏడు ఓవర్ల పాటు ఆడించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మతిన్ పటేల్, సయ్యద్ హుస్సేనీ, ఇద్రిస్, సయ్యద్ హుస్సేన్, ఫైసల్ రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ ఆలయంలో చోరికి యత్నం



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 28) : మంచాల గ్రామ శివారులో ఉన్న పెద్దమ్మ ఆలయంలో శనివారం అర్ధరాత్రి ఓ గుర్తుతెలియని వ్యక్తి చోరికి యత్నించాడు. ఆలయంలోకి ప్రవేశించగానే ఎదురుగా ఉన్న సీసీ కెమెరాను గుర్తించిన నిందితుడు సీసీ కెమెరాను ధ్వంసం చేసి రికార్డు పుటేజిని ఎత్తుకొని పారిపోయాడు. ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఉదయం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వచ్చి చోరికి గల వివరాలను సేకరించారు. ఆలయ కమిటీ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవి నాయక్ తెలిపారు.

## రేపు బండలేమూర్‌లో రక్తదాన శిబిరం

- యువకులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొనాలి
- వీఆర్‌వన్ ఫౌండేషన్ ఆర్గనైజర్ అశ్వాల బాల్‌రాజ్
- సర్పంచ్ మంగ శ్రీనివాస్



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 28) : రేపు బండలేమూర్ గ్రామంలో వీఆర్‌వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ ఆర్గనైజర్ అశ్వాల బాల్‌రాజ్, సర్పంచ్ మంగ శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రక్తదానం చేసేందుకు యువత సామాజికంగా బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరంలో రక్తం దానం చేసి ప్రాణ దాతలుగా నిలవాలని సూచించారు. ఈ రక్తదాన శిబిరానికి ప్రజాప్రతినిధులు, యువతీ యువకులు, భారీ సంఖ్యల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికుల కనీస వేతనాలను చెల్లించాలి

- ఫిబ్రవరి 16న గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయండి
- సిఐటియు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య




యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 28): తెలంగాణ రాష్ట్రంలో మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికులకు పెరిగిన ధరల ఘనవూర్ణంగా కనీస వేతనాలను చెల్లించాలని సిఐటియు జిల్లా సహకార దర్శి పెండ్యాల బ్రహ్మయ్య డిమాండ్ చేశారు. ఆదివారం అనంతరం యాచారం మండల పరిధిలో గునుగల్ రిజర్వాయర్ లో కిషన్ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికులకు ఆరోగ్య భద్రత. పిఎఫ్. ఈ ఎస్ ఐ. మరియు బోనస్ సౌకర్యం. డ్రెస్ కోడ్. పనిముట్లు. వారంలో సెలవులు ఫోన్ బిల్లులు .పెట్రోల్ అలవెన్సులు. చెల్లించాలని డిమాండ్ చేశారు.. ఈకార్యక్రమంలోజోగు రవి, పల్లాటి యాదగిరి. కే.వెంకటేష్, దేవరకోండ రమేష్.శేఖర్, యాదయ్య, గిరి వెంకటేష్.రామస్వామి. నరేందర్,కుమార్, కృాఎష్ణ, నర్సింహా, ఈశ్వర్.బిక్షపతి.నవీన్,బాల్ రాజ్, సుధాకర్, స్వామి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మామిడిపల్లిలో ఘనంగా ఇర్లగండి మైసమ్మ బోనాలు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి28):మామిడిపల్లి గ్రామం ధనగుట్ట దేవాలయంలో ఆదివారం ఇర్లగండి మైసమ్మ బోనాల ఉత్సవాల సంబరాలు అంబరాన్నంటాయి. బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.మహిళలు సంప్రదాయ వస్త్రధారణలతో తలపై బోనాలతో డప్పు చప్పుళ్ళు,పోతరాజుల విన్యాసం, యువకుల నృత్యాల మధ్య ఊరేగింపు ముందుకు సాగింది.అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారికి రాకేష్ బోనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.బోనాల వేడుకల సందర్భంగా మామిడిపల్లి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.బోనాల ఉత్సవాలలో కార్పొరేటర్లు యాతం పవన్ కుమార్ యాదవ్, చుక్క శివకుమార్, గ్రామ నాయకులు నిమ్మల నరేందర్ గౌడ్, బండారి గోపాల్ యాదవ్,గుర్జని సుమన్ గౌడ్, పేరమోని నరేష్ యాదవ్, ఈరంకి విశ్వనాథ్ గౌడ్, గణేష్ గౌడ్, గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టినుంచి కామెన్‌డేషన్ సర్టిఫికేట్‌ను అందుకున్న అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని లక్డికా పూల్‌లోని హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ తరపున అందజేసే ప్రశంసా పత్రాల ప్రధానోత్సవ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతులమీదుగా ప్రత్యేకంగా హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టరు ఎన్. మధుసూదన్ గణతంత్ర దినోత్సవ కామెన్‌డేషన్ సర్టిఫికేట్‌ను అందుకున్నారు.

## సామనగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటి ఎన్నిక

### కార్పోరేటర్ లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన సభ్యులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సామనగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటి ఎన్నికయింది. ఈ సందర్భంగా కాలనీ కొత్త కమిటి సభ్యులు ఆదివారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కాలనీలోనెలకొన్న సమస్యలను వివరిస్తు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. స్పందించిన కార్పోరేటర్ అతి త్వరలో కాలనీలో పర్యటించి సమస్యలను దశల వారిగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బల్వంత్‌రెడ్డి, జనరల్‌సెక్రటరీ విట్టా శ్రీనివాస్, అడ్వైజర్ శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఇంద్రారెడ్డి తదితరులుల పాల్గొన్నారు.

## జిల్లా రెవెన్యూ అధికారికి కామెన్‌డేషన్ సర్టిఫికేట్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని లక్డికాపూల్‌లోని హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ తరపున అందజేసే ప్రశంసా పత్రాల ప్రధానోత్సవ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతులమీదుగా ప్రత్యేకంగా హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారి గణతంత్ర దినోత్సవ కామెన్‌డేషన్ సర్టిఫికేట్‌ను అందుకున్నారు.



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃగణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బేగంపేట్ ఛత్రీ,మహంకాళి దేవాలయంవద్ద టి.డి.పి. సీనియర్ నేత కె.డి.దినేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో టి.డి.పి. నేత రాంనారాయణ్ యాదవ్ పాల్గొని జాతీయ జెండాను ఏగురవేశారు.ఈ కార్యక్రమంలో గోవింద్ పద్మారావు,టి.అనిల్, టి.డి.పి. సీనియర్ నాయకుడు డా. ప్రేమ్ ప్రకాష్ శర్మ,సోమశేఖర్, టి.డి.పి. నేత హోందాకార్ ఆనంద్, డి. గోపాల్‌రావు, ప్రథ్యం శర్మ,ధీరజ్ శర్మ,చిన్న లడ్డు,గౌతమ్ పాండేకర్‌లు పాల్గొన్నారు. అనంతరం అందరికి కె.డి. దినేష్ మిఠాయిలు పంపిణీ చేశారు.

## అపోలో' ఆదర్శప్రాయమైన సేవలకు గుర్తింపు



హైదరాబాద్, జనవరి 28, 2024: రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన (ఏబీ పీఎం-జేఏవై) కింద అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ చేస్తున్న ఆదర్శప్రాయమైన సేవలకు గుర్తింపు లభించింది. అపోలో సేవలను గుర్తిస్తూ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అనుదీప్ దుర్గిశెట్టి అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, రీసెర్చ్ సీవోవో అపర్ణా రెడ్డికి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ రెండు దశాబ్దాలుగా తెలంగాణ రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన కింద అనేక మంది రోగులకు చికిత్స అందించింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకట దీపక్ చోడిపల్లి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటా చారి, ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ మహబూబ్ పాషా, జాయింట్ కలెక్టర్ మధుసూధన్, ఏఐఎంఎస్ఆర్ సీనియర్ మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ రాజేష్, అడ్మిన్ ఆఫీసర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ తైక్వాండో జూనియర్ ఛాంపియన్‌షిప్‌లో గోల్డ్ మెడల్ సాధించిన ఆరుష్




హైదరాబాద్ మేజర్ న్యూస్ : సైదాబాద్ కాలనీకి చెందిన రమాదేవీ స్కూల్ విద్యార్థులు ఆరుష్, అమృత్ నేషనల్ తైక్వాండో పోటీల్లో లో గోల్డ్ మెడల్ సాదించారు.ఆదివారం బెంగళూరు లో జరిగిన జాతీయ తైక్వాండో జూనియర్ ఛాంపియన్‌షిప్ 2024లో అండర్ 10 వయస్సు బాలుర విభాగంలో అమృక్త గోల్డ్ మెడల్ సాదించాడు. తైక్వాండో పోటీల్లో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన ఇరువురిని కోచ్ లు, పాఠశాల ఉపాధ్యాయులు, సైదాబాద్ కాలనీ వాసులు అభినందించారు.

## చిన్నారుల్లో దాగున్న చెస్ ప్రతిభను వెలికి తీస్తున్న ఏకాగ్ర చెస్ అకాడమీ



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : ఏకాగ్ర చెస్ అకాడమీ చిన్నారుల్లో విశేష ప్రతిభ దాగిఉందని, రానున్న రోజుల్లో మేటి క్రీడాకారులుగా జాతీయ, అంతర్జాతీయస్థాయిల్లో విజయాలను సాధిస్తారని రష్యన్ చెస్ క్రీడాకారుడు, సూపర్ గ్రాండ్ మాస్టర్ సెర్జి తివియాకోవ్ అన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్ లోని ఏకాగ్ర చెస్‌అకాడమీలో రెండురోజులపాటు నిర్వహించిన శిక్షణా శిబిరంలో చిన్నారులతో కలిసి చెస్ ఆడారు. క్రీడాకారులకు తన అనుభవాలతో పాటు పలు మెళకువలు, సూచనలు చేశారు. భారతీయులు కనిపెట్టిన చెస్ క్రీడ ప్రపంచంలో తెలివైన ఆటగా ప్రసిద్ధికెక్కిందని, చెస్ తో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. మాస్టర్ గ్రాండ్ మాస్టర్స్ శ్లోక దండు, తనీష్ ఆటతీరు అద్వితీయమని, ఆకాడమీ చిన్నారులు చాలా చురుకుగా ఆటతీరును కనబరుస్తున్నారని అన్నారు. అకాడమీ సీఈఓ సందీప్ నాయుడు మాట్లాడుతూ సెర్జి తివియాకోవ్ వరల్డ్ ఛాంనియన్స్ పై గెలిచారని, ఆయన అనుభవం చిన్నారులకు చాలా ఉపయోగపడుతుందని, ఆయన రాసిన బుక్స్ చిన్నారులకు ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో కోచ్ లు చైతన్య, షీతల్, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆనందల హరి



ఆనందలహరి పుస్తకావిష్కరణ లో ప్రముఖ కవిఅమ్మంగి వేణుగోపాల్ ఆర్. క్రిష్ణయ్య -రాజ్యసభ సభ్యుడు/కవి నాళ్ళేశ్వరం శంకరం /పుస్తక రచయిత సుతా రవు వెంకట నారాయణ/ పాల్గొన్నారు.ముషీరాబాద్ మేజర్ న్యూస్

# గ్రామ కంఠం భూమిపై అధికారుల శీత కన్ను

- భూమి కాపాడడంలో అధికారులు పూర్తిగా విఫలం..!
- కలెక్టర్ తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలి

 : కీసర గ్రామస్తులు



కీసర క్రైం, మేజర్ న్యూస్(జనవరి,28):గ్రామ కంఠం భూమిలో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా, నిలువరించాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు కదా...! అక్రమార్కులకు సమాచారాన్ని చేరవేసి, నిర్మాణాన్ని గాలి కొదిలేస్తున్నారు. వివరాల్లోకి వెళితే... మేడ్చల్ జిల్లా కీసర గ్రామ పరిధిలో కోట్ల రూపాలయల విలువ చేసే గ్రామకంఠం భూమిలో గతంలో బంజరు దొడ్డిగా ఉన్నదన్న విషయం గ్రామ ప్రజలకు విదితమే.. ప్రస్తుతం దానిపై కొందరు అక్రమార్కులు కన్నేసి యదేచ్ఛగా నిర్మాణాలు చేస్తున్నారు. దీనిపై సూర్య నేటి దిన పత్రికలో వార్త వచ్చినా, స్పందించాల్సిన అధికారులు స్పందించకపోగా, దీనిపై చర్యలు తీసుకోవడం లేదు అంటే ఎంత మేరకు దీనిలో అవినీతి జరిగిందో అర్థం చేసుకోవచ్చు,ఇదే విషయమై సూర్య దిన పత్రిక మండల స్థాయి పంచాయతీ అధికారులకు,పంచాయతీ కార్యదర్శికి చర్యలు తీసుకోవాలని కోరగా...అక్రమార్కులకు వత్తాసు పలికేలా మాట్లాడుతూ... తమపై రాజకీయ నాయకుల వత్తిళ్ళు ఉన్నాయని పేర్కొంటున్నారు.

కావాలంటే మీరు అక్రమార్కులతో మాట్లాడుకొండని ఉచిత సలహాలు చెప్తూ.. దాటవేస్తున్నారు.అక్రమార్కులు ఇలాగే గ్రామ కంఠం భూమిని కబ్జా చేస్తూ పోతే భవిష్యత్ తరాల అవసరాలకు భూమి దొరకదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ తక్షణమే సంబందిత జిల్లా అధికారులచే క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయించి,ఆ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకొని గ్రామ కంఠం భూమిని కాపాడి భవిష్యత్ అవసరాలకు ఉపయోగించేలా చూడాలని గ్రామస్తులు కోరుచున్నారు.ఇంత మొర పెట్టుకుంటున్న స్పందించకుంటే ఒక రోజు కలెక్టరేట్ వద్ద ధర్నా సైతం చేయాల్సివస్తుందని గ్రామస్తులు పేర్కొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు.

పరిగి మేజర్ న్యూస్ (జనవరి 28)ః పరిగి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 1993 - 94 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులను ఘనంగా సత్కరించారు.నాటి మధుర స్మృతులను జ్ఞాపకం చేసుకొని ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గాంధీ సర్, వెంకట్ రెడ్డి, వీరన్న, చంద్రయ్య మరియు సర్వరున్నిస పాల్గొన్నారు.పూర్వ విద్యార్థులు రహీమున్నిస, మేఘమాల మరియు సరిత తదితరులు ఉన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

- వినియోగదారులు సహకరించాలి
- విద్యుత్ శాఖ ఏఈ సత్యనారాయణ



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 28) : ఆరుట్ల, జాపాల సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ సత్యనారాయణ తెలిపారు. విద్యుత్ ట్రాన్స్‌పార్మర్ లో సాంకేతిక లోపం వల్ల మరమ్మతులు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆరుట్ల, బండలేమూర్, చెన్నారెడ్డి గూడ, పిసి తండా, జాపాల, రంగాపూర్, అస్మత్‌పూర్, చాంద్‌ఖాన్‌గూడ గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

# ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

–టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి




మాట్లాడుతున్న ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి

చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 28) ః ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు చేపట్టాలని తెలంగాణరాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి అన్నారు. చేవెళ్లలోని మారిక హై స్కూల్‌లో ఆదివారం జిల్లా అధ్యక్షులు కె.గోపాల్‌నాయక్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా కమిటీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.... గత ఐదు సంవత్సరాలుగా ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టలేదని, వెంటనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి ఎరుపుల గాలయ్య మాట్లాడుతూ....కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా ఉపాధ్యాయ ఉద్యోగ విద్యారంగం సమస్యల పరిష్కారం పట్ల ప్రత్యేక చొరవ తీసుకోవాలని, తక్షణమే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. 317 జీవో ద్వారా నష్టపోయిన వారికి సొంత జిల్లాలకు బదిలీ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటప్ప, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాములయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కల్పన, అడిట్ కమిటీ చైర్మెన్ రఘుపాల్, జిల్లా కార్యదర్శులు నాగేంద్రం, వెంకటయ్య, కిషన్ చౌహాన్, భీంరెడ్డి, భగవంతురాజ్, రామకృష్ణ, భువనేశ్వరి, శివారెడ్డి, నర్సింలు, బుగ్గరాములు, గణేష్‌కుమార్, శ్యామలాదేవి, శంకర్‌నాయక్, మహ్మద్ అక్బర్, రాష్ట్ర కమిటీ సభ్యులు సుగంద, చేవెళ్ల మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు గణేష్, లాలయ్య తదితరులు ఉన్నారు.



# మైసమ్మ దేవతను దర్శించుకున్న వివిధ శాఖల ఉన్నతాధికారులు



మైసమ్మ దేవత సన్నిధిలో వివిధ శాఖల అధికారులు

కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 28): కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవతను ఆదివారం వివిధ శాఖల ఉన్నతాధికారులు దర్శించుకున్నారు. ఈసందర్భంగా రహదారులు, భవనాల శాఖ హైద్రాబాద్ చీఫ్ ఇంజనీర్ మోహన్‌నాయక్, జిహెచ్ఎంసి సూపరింటెండింగ్ ఇంజనీర్ మోహన్‌సింగ్, డిప్యూటి జనరల్ మేనేజర్లు పిహెచ్ నాయక్, హేమునాయక్‌లతో పాటు ఇతర శాఖల అధికారులు శేషురామ్ నాయక్, దశరథ్ నాయక్ తదితరులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఉన్నతాధికారులను పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు, వివిధ ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

# క్రీడలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలి

- విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే క్రీడా పోటీలు
- క్రీడా మైదానాన్ని పరిశీలించిన జడ్పీటీసీ ధారాసింగ్



పెద్దేముల్, మేజర్ న్యూస్ (జనవరి 28)ః మండల స్థాయి క్రీడా పోటీలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని పెద్దేముల్ మండల్ జడ్పిటిసి ధారాసింగ్ వెల్లడించారు. ఆదివారం పెద్దేముల్ జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో నిర్వహించే,మండల స్థాయి క్రీడా పోటీల ఏర్పాట్లను జడ్పిటిసి ధారాసింగ్, ఫిజికల్ డైరెక్టర్ రాధాకృష్ణ, కో ఆప్షన్ సభ్యులు నసీర్,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీణ్ కుమార్ గుప్తా, నేతలు కోహీర్ రవిశంకర్, కా రోబార్ నర్సిరెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. మండల స్థాయి క్రీడ పోటీలను ప్రారంభించడానికి సోమవారం ఉదయం 10 గంటలకు స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి. జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, జిల్లా విద్యాధికారి రేణుక ముఖ్య అతిథులుగా పాల్గొని, క్రీడ పోటీలను ప్రారంభిస్తారని జడ్పిటిసి ధారాసింగ్ వెల్లడించారు.మండల స్థాయి క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఏర్పాట్లు చేయాలని రాధాకృష్ణ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులలో దాగియున్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.29, 30,31 రోజుల్లో నిర్వహించే క్రీడ పోటీలకు ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని అన్నారు. 20 మంది ఫిజికల్ డైరెక్టర్ల సమక్షంలో క్రీడలు కొనసాగుతాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాములు,డివై. నర్సింలు, షబ్బీర్,సాయిలు, చందు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వివిధ కార్యక్రమాలల్లో పాల్గొననున్న తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

★ బిజీబిజీగా తిరుగుతున్న ఎమ్మెల్యే



తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 28)ః తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నేడు సోమవారం నాడు తాండూరు నియోజకవర్గంలోని వివిధ మండలాల్లోని పలు గ్రామాల్లో పర్యటించనున్నారు.అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల తోపాటు వివిధ కార్యక్రమాలల్లో పాల్గొననున్నారు. ముందుగా ఉదయం తొమ్మిది గంటల ప్రాంతంలో పెద్దేముల్ మండలం చైతన్య నగర్ లో సీసీ రోడ్డును ప్రారంభోత్సవం చేయనున్నారు. అనంతరం మండల కేంద్రంలో జరుగుతున్న క్రీడోత్సవాల కార్యక్రమంలో పాల్గొననున్నారు. అనంతరం తాండూరు మండలం అంతారం, చంద్రవంచ గ్రామాలలోని వివిధ కార్యక్రమాలలో పాల్గొని మధ్యాహ్నం తాండూరు టౌన్ లో గ్రీమ్ అండ్ మార్చంట్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొంటారు.సాయంత్రం సమయంలో పెద్దేముల్ మండలం తట్టేపల్లి గ్రామంలో జరుగుతున్న ఉర్సు ఉత్సవాల్లో పాల్గొంటారు.